నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

నేడు టీఎన్‌వీ పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రజాసంఘాల ఉద్యమ నిర్మాత టీఎస్ వెంకటరమణ పుస్తకావిష్కరణ సభను శనివారం ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కాగజ్‌నగర్‌లో నిర్వహించనున్నట్లు ఐక్య వేదిక నాయకులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక రాయల్ గార్డెన్‌లో నిర్వహించే ఈ సభకు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు వారు తెలిపారు. వక్తలుగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, రైల్వే యూనియన్ నాయకులు కె శివకుమార్, ఎస్ఆర్ శంకరన్ అకాడమీ అడ్మినిస్ట్రేటివ్ అధికారి కె సతీష్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.

నేటి నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా మూడు రోజుల పాటు జరుగుతున్న హౌస్ లిస్టింగ్ సర్వేలో ఇండ్ల జాబితా సర్వే ముగిసిందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ ఒక్క ఇల్లు కూడా తప్పిపోకుండా పూర్తి సర్వే నిర్వహించాలని, ఎక్కడ కూడా పొరపాట్లకు, తప్పులకు తావివ్వకుండా సరైన సమాచారాన్ని ఫారంలో నమోదు చేయాలని పేర్కొన్నారు. సేకరించిన వివరాలను కంప్యూటరైజ్డ్ చేయడానికి సుశిక్షితులైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించామన్నారు. సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనేలా ప్రతి రోజూ ప్రచారం చేపట్టాలని పేర్కొన్నారు.

నాణ్యతపై నజర్..!

- హోటల్‌ళ్లలో తనిఖీలపై దృష్టిసారించిన అధికారులు
- సిబ్బంది కొరతతో శాంపిల్స్ సేకరించడంలో జాప్యం
- తాజాగా నిర్మల్ ఘటనతో అప్రమత్తమైన యంత్రాంగం
- నిబంధనలు విస్మరిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

హోటల్‌లలో నాణ్యతలోపం కారణంగా ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. రుచికరమైన ఆహారం విషతుల్యమవుతోంది. డబ్బులు పెట్టి భోజనం చేసిన వారు అనారోగ్యానికి గురికావాల్సి వస్తోంది. కల్తీ ఘటనలు సర్వత్రా కలకలం రేపుతున్నాయి. రాష్ట్రంలో వివిధ ఘటనలు చోటుచేసుకోగా.. ఇటీవల నిర్మల్ జిల్లాలోని ఓ హోటల్‌లో భోజనం చేసిన ఓ మహిళ మృతి చెందడం సర్వత్రా ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటన హోటల్ భోజనం నాణ్యతపై మరింత అనుమానం తలెత్తేలా చేసింది. మరోపక్క ఇటీవల రాష్ట్ర స్థాయి ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ టీం ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన సందర్భంగా పలు హోటల్‌లలో నాణ్యతలేని ఆహార పదార్థాలు ఉన్నట్లు గుర్తించడం సర్వత్రా చర్చనీయాంశమైంది. హోటల్‌లో ఆహార పదార్థాల వినియోగంపై రాష్ట్ర స్థాయిలోనూ అత్యున్నత స్థాయిలో చర్చ జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. కానీ జిల్లా స్థాయిలో ఫుడ్‌సేఫ్టీ అధికారుల కొరత కారణంగా శాంపిల్‌ల సేకరణలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.



నిర్మల్‌లోని గ్రిల్-9 హోటల్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనలతో హోటల్ భోజనంపై సర్వత్రా అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కొన్ని హోటల్‌లు, స్వీట్ హౌస్‌లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు నాణ్యతలేని వస్తువులు వినియోగించడం, వంటశాలల్లో శుభ్రత పాటించకపోవడం.. మసాలాలు రోజుల తరబడి నిల్వ ఉంచి వినియోగించడం వంటి కారణాలతో హోటల్ భోజనం అంటేనే జనాలు భయాందోళన చెందుతున్నారు. తాజాగా ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో భోజనం చేసిన పలువురు ఆస్పత్రి పాలు కావడం..ఇందులో ఓ మహిళ మృతి చెందడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మరోపక్క ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి టాస్క్‌ఫోర్స్‌టీం కొన్ని హోటల్‌లు, స్వీట్ హౌస్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా విస్మయపరిచే విషయాలు బయటపడ్డాయి. మసాలాలు నిల్వ ఉంచడం.. స్వీట్లపై హానికర రసాయనాలు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఉదంతంతో ఒక్కసారిగా హోటల్‌లు, స్వీట్‌షాపుల్లో నాణ్యతపై సందేహాలు లేవనెత్తాయి. తాజాగా అక్కడక్కడ కొన్ని చోట్ల తనిఖీలు చేపడుతున్నప్పటికీ పూర్తిస్థాయిలో జరగడం లేదని తెలుస్తోంది. ఇటీవల పోలీసుశాఖ సైతం జిల్లా కేంద్రంలో హోటల్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన నాణ్యమైన వస్తువులను వినియోగించాలని సూచించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

అధికారులు, సిబ్బంది కొరత..!

ఇన్నాండ్లు జిల్లా ఆహారభద్రత అధికారులను నియమించినా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు కనిపించలేదు. ఇటీవల హైదరాబాదులో కుళ్లిన చికెన్ విక్రయిస్తున్నారనే కారణంగా రాష్ట్రవ్యాప్తంగా హోటల్‌లల్లో తనిఖీలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందుకు జిల్లాల వారీగా డిసిగ్నేటెడ్ ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు ఫుడ్ సేఫ్టీ (ఎఫ్ఎస్ఓ)లను నియమించింది. కానీ ఈ విభాగంలో అధికారుల కొరత ఉండటం.. ఒక్కో అధికారికి రెండు నుంచి మూడు జిల్లాల బాధ్యతలు అప్పగించడంతో వారు ఎటూ న్యాయం చేయడం లేదని తెలుస్తోంది. ఆయా హోటల్‌లల్లో నిరంతరం తనిఖీలు చేస్తూ శాంపిల్స్‌ను హైదరాబాదులోని స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కు పంపించాల్సి ఉండగా.. అధికారులు, సిబ్బంది కొరత కారణంగా ఈ ప్రక్రియకు అవరోధాలు ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు నెలల కిందట ఎఫ్ఎస్ఓను నియమించడంతో కొన్ని శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించారు. వాటి రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని అధికారవర్గాలు చెబుతున్నాయి. మరోపక్క ఈ విభాగంలో అధికారులకు సహాయకారులుగా ఉండే సిబ్బంది కొరత కూడా వేధించడంతో పూర్తిస్థాయిలో తనిఖీలకు న్యాయం జరగడం లేదని వాదన వినిపిస్తోంది.

నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాం : మెట్‌పెల్లివార్ శ్రీధర్, డిసిగ్నేటెడ్ ఫుడ్ సేఫ్టీ అధికారి, ఆదిలాబాద్



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హోటల్‌ళ్లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తాం. నిషేధిత ఆహార పదార్థాలు ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదు. ఎవరైన ఉల్లంఘిస్తే ఫుడ్‌సేఫ్టీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొన్ని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించాం. వాటి రిపోర్టుల ఆధారంగా చర్యలకు ఉపక్రమిస్తాం.

నేటి నుండి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో శనివారం నుండి మూడు రోజుల పాటు సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభలు జరగనున్నాయి. శనివారం మధ్యాహ్నం ప్రారంభమయ్యే ఈ మహాసభలు సోమవారం వరకు కొనసాగనున్నాయి. ఈ సభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా ఇన్‌ఛార్జి, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ తదితరులు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మహాసభల రెండో రోజైన ఆదివారం నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు.

విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-తాంసి

విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి సౌజన్య విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు జాతీయ న్యాయ సేవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన కలిగి ఉన్నట్లయితే భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉండటమే కాకుండా న్యాయ వ్యవస్థపై పూర్తిస్థాయి అవగాహన ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా బాలబాలికలు చదువుకునే సమయంలో చదువుపైనే ధ్యాస ఉంచాలని తెలిపారు. ఎవరైన అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే వెంటనే పోలీసులు ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు డయల్ చేయాలన్నారు. మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. పేదలు కేసుల్లో ఉన్నట్లయితే వారికి చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఉచితంగా వాదిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి గంగారాం, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ ఎయిడ్ కౌన్సిలర్ ఉమేష్‌రావు డోలే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, పీపీ రమణారెడ్డి, మండల విద్యాధికారి శ్రీకాంత్, ప్రిన్సిపల్ సుదర్శన్, హాస్టల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులు ప్రతి పోటీలో పాల్గొనాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

నేషనల్స్ ఆడాలనే లక్ష్యంతో క్రీడాకారులు ప్రతి పోటీలో పాల్గొనాలని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఎస్జీఎఫ్ అండర్-17 హాకీ టోర్నమెంట్‌లో జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. శుక్రవారం ఆదిలాబాద్‌కు రాగా వారికి స్థానిక రైల్వే స్టేషన్లో స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం రావడంపై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అండర్-17 రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో జిల్లా జట్టు ప్రథమ బహుమతి సాధించి జిల్లాలో హాకీ క్రీడకు పూర్వవైభవం తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చి నలుగురు క్రీడాకారులు నేషనల్స్‌కు ఎంపికయ్యారన్నారు. క్రీడా స్ఫూర్తిని ఇలానే చాటుతూ సీనియర్ జట్టులో చోటు సంపాదించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, కోచ్‌లు శ్రీను, శేఖర్, రవి, డేవిడ్ పాల్గొన్నారు.

శాస్త్ర విద్య ప్రోత్సాహానికే మొబైల్ సైన్స్ ల్యాబ్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

విద్యార్థులలో శాస్త్ర విద్యను ప్రోత్సహించేందుకు మొబైల్ సైన్స్ ల్యాబ్ ఉపయోగపడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లోని మొబైల్ సైన్స్ ల్యాబ్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ల్యాబ్ వల్ల విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందుతాయని అన్నారు. ఈ మొబైల్ సైన్స్ ల్యాబ్‌ను విద్యార్థులందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధూకర్, అసోషియేట్ లెక్చరర్లు లక్ష్మీనరసింహం, రాజేశ్వర్‌రావు, రిసోర్స్ పర్సన్‌లు మామిడాల తిరుపతయ్య, లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

గోండ్‌రత్న గ్రహీతకు బ్యాటరీ ట్రైసైకిల్ అందజేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గోండ్‌రత్న అవార్డు గ్రహీత సిడాం అర్జుకు కలెక్టర్ ఫండ్ నుండి రూ.50వేల విలువగల బ్యాటరీ ట్రై సైకిల్‌ను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రవికుమార్ పాల్గొన్నారు.

రాజీలేని పోరాటాలు చేశాం..విజయాలు సాధించాం..

- సీపీఐ (ఎం) ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సమస్యల పరిష్కారం కోసం కుంరంభీం-ఆసిఫాబాద్ జిల్లాలో రాజీలేని పోరాటాలు చేసి విజయాలు సాధించినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. నేటి నుండి పార్టీ 3వ జిల్లా మహాసభలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు. జిల్లాలో అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం పార్టీ దశల వారీ పోరాటాలు చేపట్టిందని, ఈ పోరాటాల ఫలితంగానే సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయని అన్నారు. దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం, కుంరంభీం ప్రాజెక్టు కాలువలు పూర్తి చేసి రైతులకు సాగు నీరందించడం కోసం పార్టీ పోరాటాలు చేపట్టిందని అన్నారు. ఆసిఫాబాద్ మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్లు, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని దీనికి అనుసంధానంగా ఉన్న జిల్లా ఆసుపత్రిలో డాక్టర్, సాంకేతిక సిబ్బందిని నియమించాలని ఇప్పటికీ పార్టీ పోరాడుతోందని అన్నారు. తునికాకు టెండర్ల నిలుపుదలకు వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించినట్లు తెలిపారు. తునికాకు పెండింగ్ బోనస్ చెల్లింపు విషయంలో మంత్రి సీతక్కను కలిసి మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. కాగజ్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రిని ఇక్కడి నుండి తరలకుండా ఉండేందుకు కాగజ్‌నగర్‌కు వచ్చిన మెడికల్ డైరెక్టర్‌ను నిలదీసి ప్రశ్నించి ఈ సమస్యను ఢిల్లీ వరకు తీసుకువెళ్లడంలో పార్టీ కీలకపాత్ర పోషించిందని అన్నారు. వాంకిడి మండలంలోని ఖిర్డి గ్రామ రోడ్డు నిర్మాణం కోసం ఖిర్డీ గ్రామం నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించడం ద్వారా ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయ్యిందనిఅన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ-సరళీకరణ విధానాలను గత ప్రభుత్వాల కంటే వేగంగా అమలు చేస్తోందని, కులమతాల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. రాబోయే కాలంలో జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటాల రూపకల్పనకు నేటి నుండి మూడు రోజుల పాటు కాగజ్‌నగర్‌లో నిర్వహించే పార్టీ మహాసభలు ఒక వేదికగా నిలుస్తాయని అన్నారు.

ఓపీఎస్ ఆకాంక్షను ఓటు ద్వారా చాటుదాం

- సీపీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు



నవతెలంగాణ-ముధోల్

ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత పెన్షన్ ఆకాంక్షను, ఆవశ్యకతను ఓటు ద్వారా చాటుదామని సీపీఎస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కృష్ణారావు అన్నారు. ముధోల్‌లోని ప్రభుత్వ ఆశ్రమోన్నత పాఠశాలలో శుక్రవారం ఆయన ఉపాధ్యాయులతో సమావేశమై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు లక్షల పైచిలుకు ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు సిపియస్ విధానంలో ఉన్నాయని, వీరందరి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ సాధనతో పాటు అనేక సమస్యల పరిష్కారానికి 2025 మార్చిలో జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి బరిలో సిపియస్ ఉద్యోగుల తరపున తాను బరిలో ఉంటున్నానని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పాత పెన్షన్‌లో ఉన్న ఉపాధ్యాయులు చాలామంది సిపియస్ విధానంలో కొనసాగుతున్నారని అన్నారు. వీరంతా తనకు అండగా నిలవాలని అభ్యర్థించారు. సిపియస్ విధానం వచ్చి 20 సంవత్సరాలైందని, త్వరలోనే రిటైర్మెంట్లు కూడా ప్రారంభమవుతాయని, వేలాదిమంది జీవితాలు రోడ్డున పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే మన కుటుంబాలు భద్రంగా ఉండాలంటే సిపియస్ వ్యతిరేకతను ఓటు ద్వారా చాటాలని పేర్కొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఆదిలాబాద్‌లో సీఎం బర్త్ డే వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజా పాలనతో ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న రేవంత్‌రెడ్డి వచ్చే పదేండ్ల వరకు సీఎంగా కొనసాగుతారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలను ప్రజా సేవా భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులతో కలిసి కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు, ఉద్యోగులు, రైతులు, మహిళలను సత్కరించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. గత సంవత్సరం నవంబర్ 8న ఆదిలాబాద్ జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి ఇక్కడి నుంచే ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారని, ఆదిలాబాద్‌పై సీఎంకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత కరెంట్, ఐదు వందల రూపాయలకే గ్యాస్, రైతు రుణమాఫీ ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన మరో పదేండ్లు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు గిమ్మ సంతోష్‌రావు, లోక ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ సంద నర్సింగ్, లక్ష్మణ్, దేరా కృష్ణారెడ్డి, ఎంఏ షకీల్ పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని దేవరకోట దేవస్థానంలో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీంరెడ్డి, దేవరకోట దేవస్థానం చైర్మన్ కొండ శ్రీనివాస్, ధర్మకర్తలు పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, అమెడ కిషన్ పాల్గొన్నారు.



నిర్మల్‌లో..

కాసిపేట : కాసిపేట 1వ గనిపై సీఎం రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్య, బన్న లక్ష్మన్‌దాస్, తిరుపతి, ఈదునూరి బాపు, సొగాల కన్నయ్య, ఎర్రవల్లి శంకర్, పూస రాజేష్, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాండే, బాల్త శీను, తిరుపతి, సంపతి మహేష్, ధరణి సాయి, రాజ్ కుమార్ పాల్గొన్నారు. కాసిపేట 2 ఇంక్లైన్ గనిపై కూడా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ పిట్ కార్యదర్శి కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవి కిరణ్, ఓవర్మెన్ లింగాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తొంగల కుమార్, సీనియర్ నాయకులు చింతం సత్తయ్య, అల్లం స్వామి గారు, యువ నాయకులు గెల్లి మనోహర్, అవునూరి రవి పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. షిర్డి సాయి సేవా సమితి, స్వామి రామానుజ తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యానగర్‌లో గల వృత్తి విద్యా శిక్షణా కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సర్టిఫికెట్లు అందజేశారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి గుర్తింపు పొందాలన్నారు. ఇక్కడ శిక్షణ పూర్తయిన తర్వాత వృత్తిని వదిలేయకుండా సొంతంగా కేంద్రాలు ఏర్పాటు చేసి ఆయా వృత్తిలో నిలదొక్కుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం టైలరింగ్ రంగంలో ఎదగడానికి మంచి అవకాశాలున్నాయన్నారు. వృత్తిపై శ్రద్ధ పెట్టి కష్టపడి పని చేస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. మూడు నెలలుగా టైలరింగ్, కంప్యూటర్ డిజైన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్‌లలో శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆయన సర్టిఫికెట్లు బహుకరించారు. కార్యక్రమంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ పీఎస్ఆర్ లక్ష్మి, ఇన్చార్జి కృష్ణ విహారి, షిర్డి సాయి సేవా సమితి అధ్యక్షుడు దెబ్బడి అశోక్, కోటేశ్వరరావు, దేవిదాస్ దేశ్‌పాండే, కౌన్సిలర్లు కలాల శ్రీనివాస్, బండారి సతీష్, జఫార్ అహ్మద్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఇందారం పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

నవతెలంగాణ-జైపూర్



మండలంలోని ఇందారం గ్రామంలో గల 109, 110 పోలింగ్ స్టేషన్లను శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

నవతెలంగాణ-జైపూర్

మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నూతన విసిబి ఏర్పాటు చేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. సబ్‌స్టేషన్ 33/11 పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాష్ట్రస్థాయి క్యారమ్ పోటీల్లో గిరిజన విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని జాదవ్ మౌనిక అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి క్యారం బోర్డ్ పోటీలో ప్రథమ స్థానం నిలిచి, బహుమతిని గెలుచుకుంది. విద్యార్థిని మంచి ప్రతిభను చాటడంతో శుక్రవారం పాఠశాల



ఉపాధ్యాయ సిబ్బంది సన్మానించి అభినందించారు. విద్యార్థినిని సన్మానించిన వారిలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, పీడీ విశ్వనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది వనిత, నీలయ్య, వసంత్, శంకర్, రాజేశ్వర్, సూరజ్ సింగ్, గంగా, పండిత్ సింగ్, రాథోడ్ ప్రకాష్, రాజశేఖర్, రాజ్యలక్ష్మి, విజయ, శ్రీకాంత్, యువజన సంఘ సభ్యులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోనీ 11వ వార్డు విద్యానగర్ కాలనీలో కోతుల దాడిలో మరణించిన బొంగోని లక్ష్మి కుటుంబ సభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. అదే వార్డులో కోతుల దాడిలో గాయాలపాలైన అమరవేని రాజన్న, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజుర సత్యం, పట్టణ, మండల నాయకులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

• ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-ఉట్నూర్

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్కారం నుంచి పండరీపూర్ వరకు భక్తులు చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్ రుక్మిణి దేవతలను దర్శించుకొని, పల్లకిని మోసి, ఊరేగింపుగా వెళ్లి భక్తులకు సాగనంపారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మెన్‌లు మాట్లాడుతూ ప్రతి ఏటా కార్తీక మాసాన్ని పురస్కరించుకొని భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేపట్టి మహారాష్ట్రలోని పండరీపూర్ విఠల్ రుక్మాయిని దర్శించుకుంటారని తెలిపారు. ఆధ్యాత్మికతోనే మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుకారాం మహారాజ్, గిత్తే మారుతీ మహారాజ్, విఠల్ మహారాజ్, భక్తులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్క్‌ను, ఐలవ్ ఎంసీకే లోగోను శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలో ఉదయం పూట పెద్దలు, పిల్లలు వ్యాయామం చేయడానికి మున్సిపల్ పార్క్‌ను ఏర్పాటుతో పాటు ఓపెన్ జిమ్, యోగశాల, వాకింగ్ ట్రాక్‌లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజుర సత్యం, వైస్ చైర్మెన్ కావలి సంతోష్, నాయకులు షబ్బీర్ పాషా, జన్నారపు శంకర్, నాయిని సంతోష్, పరిమి సురేష్, అమానుల్లా ఖాన్, కౌన్సిలర్‌లు కిషోర్ నాయక్, కుర్మా శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మున్సిపాలిటీ డీఈ అరుణ్, పార్టీ మండలాధ్యక్షులు దొనికేని దయనంద్, పట్టణాధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ అధికారులు సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఖానాపూర్ పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగవైకల్య విద్యార్థులకు స్వెట్టర్ల పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో అంగవైకల్యం గల విద్యార్థులకు స్వెట్టర్లలను పంపిణీ చేశారు. సేవా దృక్పథంతో తనవంతు సహాయంగా డాక్టర్ దత్తు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వెటర్లు పంపిణీ చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో దత్తు ఫౌండేషన్ అధ్యక్షులు మృదుల కుమార్, అమన్ ఫౌండేషన్ అధ్యక్షులు అర్బాత్ ఖాన్, హెడ్ మాస్టర్ లక్ష్మణ్, రాజన్న ఉన్నారు.

రైతు విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్

ఈనెల 10న ఆదివారం ఉదయం 11 గంటలకు జరగబోయే రైతు విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని, మున్నూరుకాపు సంఘ తిమ్మాపూర్ అధ్యక్షులు కడుకుంట్ల రవీందర్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ పట్టణంలోని మున్నూరుకాపు సంఘం భవనం దగ్గర జరగబోయే ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ మంత్రి జోగు రామన్న వస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మున్నూర్‌కాపు సంఘ గౌరవాధ్యక్షులు బీసీ రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, కోశాధికారి సిరిపురం నాగరాజు, సంఘ ముఖ్య సలహాదారులు బక్కశెట్టి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, మడిగెల గంగాధర్, కొక్కుల ప్రదీప్, గోడపురం సందీప్, ఎడ్ల రాజేందర్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో నిర్మించినటువంటి శ్మశాన వాటికను శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

నిషేధిత మత్తు పదార్థాలను నిర్మూలించాలి

• నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

నిషేధిత మత్తు పదార్థాలను సంపూర్ణంగా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె మత్తు పదార్థాల నిర్మూలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. గంజాయిని సాగుచేసినా, విక్రయించినా, రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాలను వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీలు చేసి, మత్తు పదార్థాలను నియంత్రించాలని సూచించారు. అంతర్‌రాష్ట్ర సరిహద్దులలోని చెక్ పోస్టుల వద్ద నిరంతరం నిఘా నిర్వహించాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం గురించి తెలిస్తే వెంటనే జిల్లా పోలీస్ నెంబర్ 8712671111కు తెలియజేయాలన్నారు. అలాగే టోల్‌ఫ్రీ 1908 నెంబరును సంప్రదించాలని, తద్వారా మత్తు పదార్థాలకు బారి నుంచి రక్షించవచ్చునన్నారు. విద్యా, పోలీసు, ఎక్సైజ్ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లాలోని విద్యాసంస్థల్లో మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలాల వారిగా ఇప్పటివరకు నమోదైన గంజాయి, ఇతర మత్తు పదార్థాల గురించి వివరించారు. మత్తు పదార్థాలను వినియోగించిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతీ బుధవారం గ్రామాలలో కళాకారుల ద్వారా మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జిల్లా ఎక్సైజ్ అధికారి రజాక్, డీఎస్పీ గంగారెడ్డి, డీఎంహెచ్ఓ రాజేందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి రాజేశ్వర్‌గౌడ్, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి సీఎం ప్రత్యేక కృషి

• ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-కడెం

రాష్ట్రంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంబారిపేట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు నోటు బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాలుగా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు జొన్నల చంద్రశేఖర్ గుప్తా, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు తారి శంకర్, సింగల్ విండో డైరెక్టర్‌లు గొల్ల వెంకటేష్, పడిగెల భూషణ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తక్కల సత్యనారాయణ, పట్టణాధ్యక్షులు వాజిద్‌ఖాన్, నచ్చన్‌ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, ఎలగడప మాజీ సర్పంచ్ భూమేశ్వర్, లింగాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల బాలవ్వ లచ్చన్న, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి రమేష్, శేట్‌పెల్లి మహేందర్, పాక భూమన్న, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలో 12 వార్డులకు సంబంధించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణానికి రూ.4కోట్ల 80 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్మెన్ రాజుర సత్యం, వైస్ చైర్మెన్ కావలి సంతోష్, నాయకులు జన్నారపు శంకర్, నాయిని సంతోష్, పరిమి సురేష్, అమానుల్లాఖాన్, షబ్బీర్ పాషా, కౌన్సిలర్లు కిషోర్ నాయక్, కుర్మ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, డీఈ అరుణ్, ఏఈ అరుణ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణాధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

ప్రభుత్వం అందించే బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్‌దామ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దుబార్‌పేట్ గ్రామంలో జన సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాలను అందిస్తుందని అన్నారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు అసరాగా బీమా పథకాలు ఉపయోగపడతాయన్నారు. బ్యాంకులో పొదుపు ఖాతాలు, డిపాజిట్లు, రుణాలు, సైబర్ నేరాలపై ఖాతాదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ విజయ్, ఆర్థిక అక్షరాస్యత సంస్థ కౌన్సిలర్లు సంతోష్, అరవింద్, ధంజి, ఎస్‌బీఐ సర్వీస్ పాయింట్ సాగర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లాను ప్రారంభించిన కమిషనర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నూతన నల్లా కనెక్షన్ ఏర్పాటు చేయగా, కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. నల్లా నీరు విద్యార్థులకు దాహార్తిని తీర్చడానికి ఉపయోగపడే విధంగా వాడుకోవాలన్నారు. నీటిని వృధా చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.అతిక్ బేగం, నిర్వహణ సిబ్బంది షరీఫమ్మ, వనిత, వినోద, సుదర్శన్, కవిత, రమేష్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను విజయవంతం చేయాలి

• మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్



నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 6 నుంచి చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయుటకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అధ్యక్షతన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమగ్ర సర్వేలో ప్రభుత్వం పొందుపరిచిన అంశాలు వాటిపై చర్చించారు. కౌన్సిల్ పాలకవర్గం పలు సందేహాలు తెలిపారు. పలు సూచనలు, సలహాలు సంబంధిత అధికారులు, మున్సిపల్ చైర్మెన్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు సూపర్‌వైజర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కేక్ కట్ చేసి, నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, మావల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేఆర్‌కే కాలనీలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడ్సేనా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ మావల మండల అధ్యక్షులు కుంబోజి రాములు, యువజన జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, మావల మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు గౌతమ్, సీనియర్ నాయకులు నలిమేలా నవీన్‌రెడ్డి, బబ్లు, బాలకృష్ణ, అడెల్లు, కుర్ర నరేష్, రంజిత్‌రెడ్డి, నాని, గాలిపెల్లి నాగన్న, నవీన్, అనిల్, లస్మన్న, దొగ్గలి హరీష్, రఘువంశీ, కిరణ్ పాల్గొన్నారు.

కుభీర్ : కాంగ్రెస్ మండలాధ్యక్షులు బషీర్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 55వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొట్టె హనుమండ్లు, బంక బాబన్న, జెడీ రామ్, వివేకానంద పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : సీఎం రేవంత్‌రెడి జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రసూతి ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు శ్రీహరిరావు క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేట్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, నిర్మల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ భీంరెడ్డి, పట్టణాధ్యక్షుడు నాందేడపు చిన్ను, మైనార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ హాజర్ హుస్సేన్, నిర్మల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు జునైద్ మెమన్, కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా, దేవరకోట చైర్మెన్ శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు అయ్యన్నగారి పోశెట్టి, సాయి, ఖిజర్, కొంతం గణేష్, అడప శ్రీకాంత్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడి ఎన్నిక



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల యూత్ కమిటీని ఎన్నుకున్నట్టు తాలుకా కన్వీనర్ రాజు, మండల అధ్యక్షుడు భిట్టు శ్రీనివాస్ తెలిపారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా బండి మహేష్, ఉపాధ్యక్షుడిగా వాసాల రాజవర్ధన్, సిడం సురేష్, చందిరె శేఖర్, పత్రు, సెక్రటరీగా నాయిని సాయిని ఎన్నుకున్నట్టు తెలిపారు.

కండ్ల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



విద్యార్థులు కండ్ల వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణి సూచించారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కంటి ఆసుపత్రి సహకారంతో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేని వారు తగు మందులు వాడాలని సూచించారు. ప్రారంభంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు వెంకటేశ్వర్, ఆసుపత్రి సిబ్బంది సమ్మయ్య, శ్రీనివాస్‌తో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్లు సమయ పాలన పాటించాలి



నవతెలంగాణ-కౌటాల

ఉపాధ్యాయులు పాఠశాల సమయ పాలన పాటించాలని మండల విద్యాధికారి గావుడే హన్మంతు అన్నారు. మండలంలోని వీరవెల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. శుక్రవారం నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష మాక్ టెస్ట్-04ను పరిశీలించారు. అలాగే డిసెంబర్ 04న నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కొరకు పిల్లలను సన్నద్ధం చేయాలని సూచించారు. అలాగే ప్రాథమిక పాఠశాల కుంబారి నందు పిల్లలను చదివించి, సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల సమయానికి పది నిమిషాల ముందే చేరుకోవాలని తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని లేని ఎడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పిల్లలకు రాగి జావను తప్పకుండ అందించాలి అని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి తెలిపారు. పాఠశాలకు సంబంధించిన ప్రతి రికార్డును అందుబాటులో ఉంచాలి అని కోరారు.

కలప పట్టివేత



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ రేంజ్ పరిదిలోని దంతన్‌పల్లి సెక్షన్ ప్రాంతంలోని డోర్లీ-2 వద్ద రాత్రి 2 గంటల ప్రాంతంలో అటవీ అధికారులు అక్రమ కలప పట్టుకున్నారు. ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ సింగ్ సర్దార్ తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా అటవీ శాఖ అధికారి ముందస్తు సమాచారం మేరకు కౌటన్ మొవాడ్ నుండి మందమర్రి వైపు వెళ్తున్న కారు నెంబర్ (ఏపీ10ఏజి 6165) వాహనంలో అక్రమంగా కలప తరలిస్తుండగా ఆసిఫాబాద్, కెరమెరి, జోడేగాట్, తిర్యాని సిబ్బంది సమిష్టిగా తనిఖీలు నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు. కారు అనుమానాస్పదంగా కనిపించడంతో డోర్లీ 2 ప్రాంతంలో ఆపడానికి సిబ్బంది ప్రయత్నించారు. నిందితులు కారు వదిలి పారిపోవడానికి ప్రయత్నించడంతో వారిని పట్టుకొని, వారితో పాటు వచ్చిన మరో పల్సర్ బైక్ నెంబర్ టీజీ19, 0169 తోపాటు ఇద్దరు నిందితులు మెట్పల్లికి చెందిన కుంసోత్ కృష్ణ, సర్వాయిపేటకు చెందిన బానోత్ శంకర్‌ను రేంజ్ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో 12 కలప దుంగలు పట్టుకున్నారని, వాటి విలువ సుమారు రూ.56, 236 ఉంటుందని నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ తనిఖీల్లో సెక్షన్ అధికారులు మహేందర్, సాయి, విజయ్, బీటు అధికారులు ప్రకాష్, సాదిక్, వెంకటేష్, స్వప్న పాల్గొన్నారు.

యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కెరమెరి

ఈ నెల 26వ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే రఘు జోలి యాత్రను విజయవంతం చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రూప్‌లాల్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు ఆధ్వర్యంలో చేపట్టే ఈ యాత్ర భద్రాచలం నుంచి మొదలుపెట్టనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో తొమ్మిది జిల్లాల గుండా కొనసాగుతుందని తెలిపారు. కుమురంభీం జిల్లాలో వచ్చే నెల మూడు రోజుల పాటు రఘుజోల్ యాత్ర కొనసుగుతుందన్నారు. ఈ యాత్రలో భాగంగా లంబాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ యాత్రను చేయుటకు జిల్లాలోని లంబాడ సమాజమంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రవి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జరుపుల తిరుపతి, నాయకులు రాథోడ్ శేష రావు, రాథోడ్ బలరాం నాయక్, జాటోత్ రవి, అజ్మీర తిరుపతి, చవాన్ కిషన్ పాల్గొన్నారు .

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పెంచికల్ పేట్

మండలంలోని కొండపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు తిరుమల గౌడ్, ప్రశాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలకు వారు చేసిన సేవలను గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నర్సాగౌడ్, ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కాసిపేట

మండలంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ స్వర్ణ లత తెలిపారు. శనివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 11:00 గంటల వరకు కొండాపూర్ 33కేవీ సబ్ స్టేషన్‌కు సంబంధించిన మరమ్మత్తుల కారణంగా మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆసిఫాబాద్/కెరమెరి



అర్హులైన ప్రతి ఒక్కరి పేరు, ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవాపూర్, అనార్‌పల్లి, తుమ్మగూడ గ్రామపంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారిలతో కలిసి సందర్శించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన రంగవల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా దరఖాస్తు స్వీకరించాలని, ఇతర తప్పుల సవరణకు అందిన దరఖాస్తులను పరిష్కరించాలని, మరణించిన వారి వివరాలు జాబితా నుంచి తొలగించేందుకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తొలగించాలని తెలిపారు. ఓటరు సవరణ కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతుందని, ఓటరు జాబితా



కెరమెరి

సవరణకు బూత్ స్థాయి అధికారులతో ఆగస్టు 20వ తేదీ నుండి సెప్టెంబర్ 15వ తేదీ వరకు ఇంటింటా సర్వే చేపట్టడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 29వ తేదీన ఓటర్ జాబితా ముసాయిదా ప్రకటించడం జరిగిందని, ఇట్టి జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే బూత్ స్థాయి అధికారులకు తెలియజేయాలని అన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం అనంతరం జనవరి 1, 2025న తుది జాబితా ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలో ఓటరు సవరణ కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో చేపట్టిందని, ఈ నెల 9, 10 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు పాల్గొన్నారు.

జిల్లాలోని ప్రతి గ్రామానికి టెలికం సేవలు

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని ప్రతి గ్రామానికి టెలికాం సేవలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సీసీఏ, సీఎం సంపత్‌తో కలిసి బీఎస్ఎన్ఎల్, టీ ఫైబర్, ఎయిర్ టెల్, జియో నెట్వర్క్‌ల ప్రతినిధులు, విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెలికాం సేవలు అందని గ్రామాల్లో వెంటనే టవర్ నిర్మాణాలు పూర్తిచేసి సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, పీడీఎస్ బియ్యం, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ కూలీల వేతనాలు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో టెలికాం అధికారులు ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టెలి తెలంగాణ టెలికాం సర్కిల్ జాయింట్ సీసీఏ సీఎం మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ ఆవాస ప్రాంతాలలో టి ఫైబర్ ద్వారా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రయివేట్ నెట్వర్క్ సంస్థలు అయినా ఎయిర్ టెల్, జియో సంస్థల వారి సమన్వయంతో ప్రతి గ్రామంలో టెలికాం సేవలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలికాం సంస్థల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వాంకిడి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం తిని 50 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటనలో డీటీడీఓ, ఏటీడీఓ, హెచ్ఎం, వార్డెన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో యువజన, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురై ఇంకా ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఇంత పెద్ద సంఘటన జరిగినప్పటికీ జిల్లా అధికారులు కానీ రాష్ట్ర కమిషనర్ కానీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. హాస్టళ్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని, ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం 10 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, ఏఐటీసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శి దివాకర్, భోగే ఉపేందర్, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శనిగారపు మల్లేష్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, టీపీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నైతం రాజు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టీకానంద్, అంబేద్కర్ సెంటర్ కమిటీ ప్రధాన కార్యదర్శి సుధాకర్ దుర్గే, జై భీం సేన జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి జాడే రవిదాస్ పాల్గొన్నారు.

బాలల హక్కుల వారోత్సవాలను విజయవంతం చేయాలి

- జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో ఈ నెల 14వ తేదీ వరకు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బాలల హక్కుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 14వ తేదీ వరకు జరగనున్న బాలల హక్కుల వారోత్సవాలను సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సంస్థ అధికారి మహేష్, డీహెచ్ఈడబ్ల్యూ మిషన్ సమన్వయకర్త శారద, చైల్డ్ లైన్ సమన్వయకర్త బాల ప్రవీణ్ పాల్గొన్నారు.

నాణ్యమైన పత్తి తెచ్చి ధర పొందాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులు నాణ్యమైన పత్తి తీసుకువచ్చి సరైన ధర పొందాలని జిల్లాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని ఆసిఫాబాద్‌లో గల కేవీపీ అగ్రోటెక్ జిన్నింగ్ మిల్లులో, కొండపల్లిలో గల గౌరీనాథ్ వైట్ గోల్డ్ జిన్నింగ్ మిల్లులో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా మార్కెటింగ్ అధికారి అశోక్ అహ్మద్‌లతో కలిసి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు పత్తి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పత్తిని ఆరబెట్టి తేమ 8 శాతం నుండి 12 శాతం లోపు ఉండేలా చూసుకోవాలని, ఒకరోజు ముందుగా రైతులు తమ వివరాలను పత్తి కొనుగోలు కేంద్రం వారి వద్ద ధ్రువీకరించుకొని అనంతరం పత్తిని విక్రయించేందుకు తీసుకురావాలని తెలిపారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మిగిలిన జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు ప్రక్రియ త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్, సీపీఓలు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

- బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

నవతెలంగాణ-తాండూర్

భూ కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. బెల్లంపల్లిలో కాంగ్రెస్ లీడర్లపై మావోయిస్టు పార్టీ చేసిన భూ కబ్జాల ఆరోపణలపై స్పందిస్తూ శుక్రవారం క్యాంప్ ఆఫీసులో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బెల్లంపల్లిలో కబ్జాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదని తెలిపారు. భూ కబ్జాలకు పాల్పడిన వారు తమ పార్టీకి చెందిన వారైనప్పటికీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. భూ కబ్జాలపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు ఆదేశించారు. విచారణలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఏ ఇతర పార్టీలకు చెందిన వారెవరైనా కబ్జాకు పాల్పడినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి అక్రమాలకు చోటు లేదని తెలిపారు. మచ్చలేని రాజకీయ జీవితం తనదని పేర్కొన్నారు. బెల్లంపల్లి ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పనిచేస్తానన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భూ కబ్జాలను ఎప్పటికప్పుడు కట్టుదిట్టం చేస్తున్నట్లు తెలిపారు. ఈ. సమావేశంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమరి సూరిబాబు, జిల్లా నాయకులు మునిమంద రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

గత సంవత్సరం జిల్లాలో నిర్వహించిన ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో వివిధ రకాల సేవలు అందించిన వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని బాధితులు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్‌లో జరిగిన ఎన్నికలకు సంబంధించి భోజన వసతి కల్పించిన వారికి రూ.18 లక్షలు, వీడియో గ్రాఫర్స్‌కు రూ.15 లక్షలు, పెట్రోల్ డీజిల్ పోసిన బంకు యజమానికి రూ.17 లక్షలు, కంప్యూటర్ దుకాణదారునికి రూ.13 లక్షలు, వాహనాలు ఏర్పాటు చేసిన వారికి రూ.7.5 లక్షలు పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు ఉండడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఈఓ దృష్టికి తీసుకువెళ్లగా నెలరోజుల్లో పెండింగ్ బిల్లులు మంజూరు అయ్యేలా చూస్తామని తెలిపినట్లు వివరించారు. ఒకవేళ అధికారులు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుంటే రానున్న రోజుల్లో ఆందోళన చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాధితులు సుదర్శన్, సలీం, వంశీ, గుండ సోను, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఇంటి వద్ద ఆయన ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మసాడే చరణ్, సీనియర్ నాయకులు చునర్కర్ వసంత్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎంపీపీ బొమ్మన బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, షేక్ అసద్, మహేష్ గౌడ్ సలీమ్, దీపక్, రెబ్బెన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడే రమేష్, చిరంజీవి, శంకర్, అబ్బాస్ పాల్గొన్నారు.

శ్యాం నాయక్ నివాసంలో

జిల్లా కేంద్రంలోని శ్యాం నాయక్ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు గడ్డల సత్తన్న, జక్కన్న బాలేష్, నిజాం, లోకేష్, వెంకటేష్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

రెబ్బెన : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు లావుడ్య రమేష్, బ్లాక్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, మాజీ జడ్పీటీసీ వేముర్ల సంతోష్, దుర్గం సోమయ్య, పల్లె ప్రకాష్ రావు, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పేసరి మధునయ్య రఘుపతి, మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్ పాల్గొన్నారు



పెంచికల్ పేట్ : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ నాలయకులు మండలంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బోయిరే బండు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేయించి, ఆలయంలో అభిషేకం చేయించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో టపాకాయలు పేలుస్తూ, కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, పుల్గం భాస్కర్, తాళ్ల లాంచు, బోయిరే వాగన్న, రౌతు తిరుపతి, సాద్గారి ప్రకాష్, కొల్లిపాక శ్రీనివాస్, రామగోని శంకర్ గౌడ్, దాసరి చంద్రమౌళి, పొట్టే లచ్చన్న, ఎల్కరి సుధాకర్, తాళ్ల రాజన్న, ఎల్కరి లచ్చన్న పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో శుక్రవారం ముఖ్యమంత్రి జన్మధిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఉదయం రంగనాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఆస్పత్రి, పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూస శంకర్ నాయకులు, హకీం, బుజాడీ బాబాజీ, ఆత్రం రాజారాం, తుమ్మిడి వెంకటేష్, సజ్జాత్ అలీ, తోర్రం వెంకటేష్ పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్సీ వర్గానికి చెందిన నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట నాయకులు సురేష్ గూడ్, గుమ్మల శ్రీనివాస్, ఇగురపు వెంకటేష్, జంగిటి మల్లేష్, గోగునూరి తిరుపతి పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో భీంకరీ నారాయణ, టోంబ్రే మారోతి, శ్రీనివాస్, మేకల ప్రసాద్, మస్తాక్ హుసేన్, రాజన్న, సత్యాన్న, గట్ల శంకర్, తోకల భీమయ్య, నిస్తూరి సత్యన్నా, లోడెల్లి ప్రవీణ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

ఎన్యుమరేటర్లకు సర్వే ఫామ్స్ అందజేత

నవతెలంగాణ-కాసిపేట



మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించిన 73 మంది ఎన్యుమరేటర్లకు ఎంపీడీఓ సత్యనారయణ సింగ్, ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ ఫామ్స్ అందించారు. సామాజిక, ఆర్థిక, విద్యా ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా షెడ్యూల్ ప్రకారం ప్రారంభించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. కోమటిచేను, తాటిగూడ, కోనూర్ గ్రామ పంచాయతీలలో సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ అమరేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-తాండూర్



కుటుంబ సర్వే కు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం పంచాయతీ సెక్రటరీలకు సర్వే మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలంలో మొత్తం 9837 నివాస గృహాలు ఉన్నాయన్నారు. మొత్తం గృహాలను 90 బ్లాకులుగా విభజించి 65 మంది సిబ్బందిని సర్వే కోసం నియమించినట్లు తెలిపారు. ఏడుగురు సిబ్బందిని అత్యవసర పరిస్థితిలో వినియోగించుకునేందుకు రిజర్వుడుగా ఉంచడం జరిగిందన్నారు. సర్వే జరిగే ప్రాంతాలలో ఆరుగురు సూపర్‌వైజర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. మండల ప్రజలు సర్వేకు వచ్చిన సిబ్బందికి వివరాలు అందించి సహకరించాలని కోరారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు తరలివెళ్లిన మండల నాయకులు



నవతెలంగాణ-జన్నారం

మందమర్రి పట్టణంలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలకు మండల పార్టీ నాయకులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కనికరం అశోక్ మాట్లాడుతూ ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజల పక్షాన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. తరలి వెళ్లిన వారిలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కూకటికారి బుచ్చయ్య, కొండ గొర్ల లింగన్న, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతు విజయశంకర్, కిషన్, లక్ష్మణ్, రాజన్న, జయక్క, అంజన్న ఉన్నారు.

స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-మందమర్రి

స్ట్రక్చర్ మీటింగు ఏర్పాటు చేయాలని శుక్రవారం ఏఐటీయూసీ నాయకులు ఆధ్వర్యంలో 15 డిమాండ్లతో జీఎం దేవేందర్‌ని కలిసి డ్రాఫ్ట్ అందచేశారు. లేఖలో తెలిపిన ప్రధాన అంశాలు ఆర్కేపీ ఏరియా ఆస్పత్రి, కెకె1 డిస్పెన్సరీలలో డాక్టర్ల కొరత ఉండడంతో సరైన వైద్య సదుపాయం లేక కార్మికులకు ఇబ్బంది కలుగుతుందని అవసరమైన మేరకు వైద్యులను నియమించాలన్నారు. కేకే ఓసీ ఉద్యోగులకి క్వార్టర్స్ లేని సొంత ఇల్లు ఉన్న కార్మికులకు హెచ్‌ఆర్ఏ ఇంటి కిరాయి చెల్లించడం లేదని వారికి తక్షణమే ఇంటి అద్దె చెల్లించాలన్నారు. సింగరేణి క్వార్టర్లలో ప్రయివేటు వ్యక్తులు ఇల్లీగల్ గా ఉండడం వలన మంచి క్వాటర్లు లభించక కార్మికులకు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఇల్లీగల్‌గా ఉన్న వాళ్లను ఖాళీ చేయించి కార్మికులకు ఇవ్వాలని తదితర 15 డిమాండ్లతో స్ట్రక్చర్ మీటింగు ఏర్పాటు చేయాలని జీఎం ని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్ పాల్గొన్నారు.

కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- మండల ప్రత్యేక అధికారి కిషన్, ఎంపీడీఓ శశికళ
- ఎన్యుమరేటర్లకు సర్వే సామాగ్రి అందజేత



నవతెలంగాణ-జన్నారం

కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ ఎంపీడీఓ శశికళ అన్నారు. శుక్రవారం మండలంలోని 29 గ్రామపంచాయతీలలో నిర్వహించనున్న కుటుంబ సర్వేకు సంబంధించిన సామాగ్రిని ఆయా గ్రామాల ఎనిమిరేటర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ కిషన్, ఎంపీడీఓ శశికళ సర్వేపై సూచనలను సలహాలు అందించారు. గ్రామాల్లో సర్వేను పగడ్బందీగా చేయాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఇంటింటికీ తిరుగుతూ సర్వే చేయాలని సూచించారు. పదిమంది ఎనిమిరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. ఇన్‌చార్జి పీఓపీఆర్డీ జలంధర్, ఏపీఎం బుజ్జన్న, ఎంఈఓ విజయ్ కుమార్, ఈసీ విలాస్, వివిధ గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు అంగన్‌వాడీలు ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

- మంచిర్యాల ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్

నవతెలంగాణ-లక్షెట్టిపేట

ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగలిన పరిష్కరించాలని ఆర్డీఓ గూడూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధరణి పెండింగ్ సమస్యలు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రాడ్యుయేషన్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల దరఖాస్తులు స్వీకరణ, పెండింగ్ మీసేవ సర్టిఫికెట్ల పరిష్కారం, స్పెషల్ క్యాంప్ అండ్ డే, ఓటర్ నమోదు, సవరణలు స్వీకరించాలని పలు అంశాలపై సమీక్ష నిర్వహించి షెడ్యూల్ ప్రకారం సమయానికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏ దిలీప్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కుల గణన పేరుతో ప్రజా సమస్యలు పక్కకు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య

నవతెలంగాణ-మంచిర్యాల



మహాసభల్లో జాతీయ కార్యదర్శి ఏచూరి చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని, కుల గణన పేరుతో ప్రజల సమస్యలను పక్కకు పెట్టిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రిలో నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా 3వ మహా సభల్లో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పోడు భూముల సమస్య పెద్ద ఎత్తున ఉందని, గత ప్రభుత్వంలో పోడు భూముల సమస్యలకు పరిష్కారం దొరకలేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములపై దృష్టి పెట్టి పోడు రైతులకు న్యాయం చేయాలని కోరారు. పోడు పట్టాలు అందించి రైతులకు న్యాయం చేయాలని తెలిపారు. సగం మంది రైతులకు కూడా రైతు రుణ మాఫీ కాలేదని రుణమాఫీ విషయంలో ప్రభుత్వం మాట దాట వేస్తుందన్నారు. నిరుద్యోగ భృతి ఇప్పటికి కార్యాచరణకు నోచుకోలేదని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పక్కకు పెట్టిందని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. పలు అంశాలపై మహా సభల సాక్షిగా ఉద్యమాలు నిర్వహించేందుకు సీపీఐ(ఎం) సిద్ధం అవుతుందని తెలిపారు. వామపక్ష నాయకులతో కలిసి పార్టీ నాయకులు పని చేయాలని నాయకులకు సూచించారు. భూ సమస్యలు, రైతాంగా, రోడ్లు, డ్రైనేజ్ సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. ప్రజా సంఘాల పని తీరుపై ప్రజల అభిప్రాయాలు సేకరించాలని, ప్రజల్లో బలం, బలహీనతలపై చర్చలు జరిపి రానున్న రోజుల్లో పార్టీ నిర్మాణంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలనేది కమిటీలు చర్చించుకోవాలని సూచించారు. మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్, జిల్లా కార్యదర్శి సంకె రవి, కార్యదర్శివర్గ సభ్యుడు గోమాస ప్రకాష్, సీనియర్ నాయకులు ఎస్‌వి నరసింహారావు, సత్యనారాయణ, కమలకుమారి, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ పాల్గొన్నారు.



ఓపెన్‌కాస్ట్ బ్లాస్టింగ్‌లతో గోడలకు బీటలు

నవతెలంగాణ-జైపూర్



ఇటు వైపు శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్ గని, మరో వైపు ఇందారం ఓపన్‌కాస్ట్ గని.. రెండింటి మధ్యన గల రామారావుపేట్ గ్రామస్థులు దినదినగండంగా కాలం వెల్లదీస్తున్నారు. శ్రీరాంపూర్ ఓపన్‌కాస్ట్ గని విస్తరణలో భాగంగా కొనసాగుతున్న తవ్వకాలకు సంబంధించిన బ్లాస్టింగ్‌ల కారణంగా నివాస గృహల గోడలు బీటలు వారుతుండగా పటిష్టంగా నిర్మించుకున్న బిల్డింగ్‌లు వైబ్రేషన్‌తో వినికిపోతున్నట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇండ్లు ఓసీ బ్లాస్టింగ్ కారణంగా ఎప్పుడైనా కూలే ప్రమాదం లేకపోలేదని గ్రామస్థులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఓపన్‌కాస్ట్ గని ఏర్పాటు విషయమై ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో వద్దు మొర్రో అన్నా విన్పించుకోకుండా సింగరేణి అధికారులకు తోడు ప్రభుత్వ అధికారులు పట్టుబట్టి గని తవ్వకాలకు అనుమతించారని ఆరోపిస్తున్నారు. ఓసీ ఏర్పాటు కారణంగా శబ్ధ కాలుష్యంతో పాటు వాయు, తాగు నీటి కలుష్యతం ఏర్పడుతుందని ఫలితంగా తమ జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. లాభాల దృష్టితో సింగరేణి తీసుకునే ప్రతి నిర్ణయానికి స్థానిక ప్రభుత్వ అధికారులు తలూపడం తప్పా స్థానికుల వాదనలు, అభ్యంతరాల పట్ల ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు..శ్రీరాంపూర్ ఓసీ కారణంగా ఏర్పడుతున్న సమస్యలను వివరిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు పిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు, సింగరేణి అధికారులు తక్షణమే స్పందించకపోతే గ్రామస్థులతో కలిసి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



నగదు బదిలీలు జరిగేలా చూసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్



సీఎం పీఎఫ్ అధికారులు సింగరేణి నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఉద్యోగుల ఎకౌంట్లో నగదు బదిలీలు జరిగేలా చూసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జీఎం సూర్యనారాయణ, రీజినల్ కమిషనర్ సీఎంపీఎఫ్ హరి పచోరి ఆధ్వర్యంలో సిఎంపీఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం, ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులు, ప్రయివేట్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రావలసిన సీఎంపీఫ్, పెన్షన్, పేమెంట్ ఆర్డర్ కాపీలు వీలైనంత తొందరగా రావాలని, దీనికి సంబంధించిన అన్ని చర్యలను సంబంధిత అధికారులు తీసుకోవాలని అన్నారు. అలాగే గనుల విభాగాల్లో పనిచేస్తున్న సంక్షేమ అధికారులు పెన్షన్ ఆర్డర్ కాపీలకు సంబంధించి, రివైజ్డ్ పెన్షన్ సంబంధించిన అన్ని అంశాలను ఉద్యోగులకు కూలంకషంగా తెలిపాలని కోరారు. ఈ సందర్భంగా సీఎంపీఫ్ రీజినల్ కమిషనర్ హరి పచోరి మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల కాంట్రాక్టు ఉద్యోగులకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని కూలంకషంగా పరిశీలించి వీలైనంత త్వరగా ప్రాసెస్ చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఇన్‌చార్జి ఎస్ఓ టు జీఎం శ్రీధర్ రావు, డీజీఎం పర్సనల్ అరవింద రావు, ఏఐటీయూసీ నాయకులు ముస్కే సమ్మయ్య, వీరభద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, డీవై పీఎం దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రాజెక్ట్‌ను పరిశీలించిన పెద్దపల్లి ఎంపీ



నవతెలంగాణ-మందమర్రి

క్యాతనపల్లి రైల్వే ఓవర్ ఓవర్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్‌ని శుక్రవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ సంబంధిత అధికారులతో బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం అవ్వకుండా పని వేగవంతంగా సాగాలని అధికారులకు సూచనలు చేశారు. రవాణా సౌకర్యం సకాలంలో మెరుగు పరచాలని బ్రిడ్జి ప్రాముఖ్యతను గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించడానికి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్షించారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన ఫ్లైయాష్ సరఫరా చేయాలని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ జనరల్ మేనేజర్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జైపూర్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు.కాంగ్రెస్ జిల్లా నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసిన నాయకులు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో గల వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్నారం : సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్ మేకల మాణిక్యం, రాజశేఖర్, మత్స్య శంకరయ్య, ఇందయ్య, దుమల రమేష్, ఇసాక్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడులకు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పటాసులు కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మాజీ ఎంపీపీ అన్నం మంగ-చిన్నన్న, మాజీ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, మండలఅధ్యక్షులు పింగళి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమేల రాజు పాల్గొన్నారు.

తాండూర్ : మండలం ఐబి కేంద్రంలో శుక్రవారం సీఎ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి జై రేవంతన్న జై ముఖ్యమంత్రి అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా నాయకులు సిరంగి శంకర్, మాసాడి తిరుపతి డాక్టర్ శంకర్ సత్యం, రాజేశం, శివకృష్ణ, రఘు, రామ్ చందర్ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో డ్రయినేజీ సమస్య పరిష్కారం



నవతెలంగాణ-లక్షెట్టిపేట

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో కలెక్టర్ కుమార్ దీపక్ చొరవతో డ్రైనేజీ సమస్య పరిష్కారమైంది. ఈ నెల 11 నుంచి 14 వరకు పాఠశాలలో జోనల్ స్థాయి క్రీడాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ పాఠశాలలో డ్రైనేజీ సమస్యల ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వెల్లారు. కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్‌కు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికపై పెద్దపల్లి నుండి డ్రైనేజ్ హైడ్రాలిక్ క్లీనింగ్ మిషన్ తెప్పించి, గురుకుల పాఠశాలలోని ప్రధానమైన డ్రైనేజీ పైపులైను శుభ్రం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రిన్సిపల్ కె రమా కళ్యాణి మాట్లాడుతూ సమస్యను పరిష్కరించిన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ ఆదేశానుసారం స్పందించిన మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్‌కు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

ఓవర్‌మెన్‌లకు పోస్టింగ్ అర్డర్లు ఇవ్వాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి యాజమాన్యం అక్టోబర్ 16వ తేదీన సింగరేణి వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో పని చేస్తున్నటువంటి ఓవర్మెన్లకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా సర్వేస్లో అవకాశం కల్పించారని వారికి వెంటనే పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టెం లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి వ్యాప్తంగా 2016,17 సంవత్సరంలో రిక్రూట్మెంట్ అయినటువంటి జేఎంఈటీ ఉద్యోగులకు వారి ఐదు సంవత్సరాల వ్యవధి కాలం అయిపోయినప్పటికీ వారికి ఓవర్మెన్‌గా ఉద్యోగోన్నతి ఇవ్వకపోవండంతో అర్హులైన వారందరూ శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు.

విద్యార్థిని అభినందించిన ఎంఈఓ

నవతెలంగాణ నస్పూర్

వాలీబాల్ జోనల్ స్థాయికి ఎంపికైన శాతం అభిరామ్‌ను నస్పూర్ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి దామోదర్ రావు శుక్రవారం అభినందించారు. నవంబర్ 6వ తేదీ తాళ్లపేట్ మండల దండేపల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలో ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. మంచిర్యాల జాబ్ సెక్రటరీ రాజా టోర్నమెంట్ ఆర్గనైజర్ కుమారి, ఉపాధ్యాయ సంఘం బన్న రవీందర్, పత్తి సత్తయ్య, గాజుల శ్రీనివాస్ అభినందించారు. త్వరలో జరిగే జోనల్ స్థాయి క్రీడా పోటీలలో అభిరామ్ పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కొండగొర్ల విఠల్ తెలిపారు.



దివ్యాంగుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అభిలాష అభినవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యను విన్నవించుకున్నారు. జిల్లాలోని అన్ని కుల సంఘాలకు భవనాలు ఉన్నాయని దివ్యాంగులు సమావేశం ఏర్పాటు చేసుకోవాలంటే ఎటువంటి భవనాలు గాని, స్థలాలు గాని లేవని తెలిపారు. పాత తహసీల్దార్ కార్యాలయ విశ్రాంతి ఉద్యోగుల భవనం పక్కన గల స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సట్టి సాయన్న, ప్రవీణ్ కుమార్, కే.భగవాన్, టి.ముత్యం, బి.రాజేశ్వర్, ఎస్.సత్యనారాయణ, భూమేష్, జి.శ్రీనివాస్, ఎస్.చిన్నక్క, సౌమ్య పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల అధికారి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కోసినిలో పోలింగ్ కేంద్ర సిబ్బందితో మాట్లాడుతున్న ప్రధానాధికారి సి సుదర్శన్‌రెడ్డి పట్టణంతో పాటు మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి సందర్శించారు. పట్టణంతో పాటు మండలంలోని కోసిని పంచాయతీ పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా ఉన్నారు.



జీఓ నెం.27 సవరించాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

రైస్ మిల్లర్లకు శాపంగా మారుతున్న జీఓ నెం. 27ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రా మిల్లర్స్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.శివకుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే కొన ఊపిరితో కొనసాగుతున్న రైస్ మిల్లులు ఈ జీఓ ద్వారా పూర్తిగా చతికిలపడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ జీఓ ప్రకారం రైస్ మిల్లర్లకు సీఎంఆర్ బియ్యం కింద ఇచ్చే ధాన్యంలో పది శాతం బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని, అంతేకాకుండా ధాన్యంలో 17 శాతం తేమ ఉన్న కారణంగా ఎఫ్ఎక్యూ ప్రకారం బియ్యాన్ని ప్రభుత్వానికి సరఫరా చేయడం వీలుకాదని అన్నారు. ఇది తమకు భారంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లాను డెఫ్‌సిటీ జిల్లాగా పరిగణించినందున ఈ జిల్లాను డిఫాల్ట్ మిల్లుల జాబితా నుండి తొలగించాలని కోరారు. ఈ ఖరీఫ్‌లో ఇచ్చేవి సన్నధాన్యం కావడంతో క్వింటాలుకు 67 కిలోల బియ్యం వచ్చే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. వీటన్నింటిని పరిగణలోనికి తీసుకొని జీఓ నెం. 27ను సవరించి రైస్‌మిల్లర్ల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

రిమ్స్‌లో 11న ఉచిత గ్రహణం మొర్రి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో ఈ నెల 11న 0-18 సంవత్సరాల పిల్లలకు ఆర్బీఎస్కే, డీఈఐసీ ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి, పెదాల చీలిక, అంగిలి చీలిక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.నరేందర్, ఆర్బీఎస్కే సమన్వయకర్త డా.శ్రీనివాస్ వైసి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత వ్యాధులకు ఏవిఆర్ హాస్పిటల్ హైదరాబాద్ వైద్యుల బృందం పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు రిమ్స్‌లోని అవుట్ పేషెంట్ బిల్డింగ్ రెండో అంతస్తు 46 నెంబర్ గదిలో శిబిరం ఉంటుందని పేర్కొన్నారు.

ఇన్‌చార్జి డీఆర్వోగా రత్న కళ్యాణి

నవతెలంగాణ-నిర్మల్ రూరల్



ఇన్‌ఛార్జి డీఆర్వోగా రత్నకళ్యాణి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీఓగా పని చేస్తున్న ఈమె శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్ఓ కార్యాలయంలో అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

ఓటు ప్రాముఖ్యతపై అవగాహన



నవతెలంగాణ-జైపూర్

ఐకేపీ కార్యాలయంలో ఓటు ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యూకేషన్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్(ఎస్వీఈఈపీ) కార్యక్రమం ద్వారా శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల సమాఖ్య కార్యాలయం ఎదుట మహిళా సంఘాల సభ్యులు ఓటు హక్కుకు ప్రాధాన్యతను వివరిస్తూ రంగవల్లులు వేశారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం రాజకుమార్, వీఓఏలు, వీఓ లీడర్లు, మండల సమైఖ్య లీడర్లు, సీసీలు పాల్గొన్నారు.

భీమారంలో...

భీమారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో శుక్రవారం సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యూకేషన్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్(ఎస్వీఈఈపీ) కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏపీఎం త్రయంబక్, మహిళా సంఘాల సభ్యులు, సీసీలు, వీఓఏలు, వీఓ లీడర్లు పాల్గొన్నారు.

గౌడజాన హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షుడి ఎన్నిక



నవతెలంగాణ-కుభీర్

మండల కేంద్రానికి చెందిన చేపూరి కనకగౌడ్‌ను గౌడజన హక్కుల పోరాట సమితి గౌరవాధ్యక్షులుగా శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న ఆయా గ్రామాల గౌడ కులస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వారి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం తరుపున అన్ని సౌకర్యాలు, గౌడ కులస్తులకు అందేలా చూస్తామని తెలిపారు. దీంతో మండలంలో నూతనంగా ఎన్నుకున్న గౌరవాధ్యక్షుడిని సంఘ సభ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కులస్తులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల మంజూరులో జాప్యం సరికాదు

నవతెలంగాణ-తలమడుగు

ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని బీజేవైఎం మండలాధ్యక్షులు కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ సాంక్షేమ పథకాల కుదింపు కొరకే రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని పేర్కొన్నారు. వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.

ఓటుహక్కును ప్రతి ఎన్నికల్లో వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్యామలదేవి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు దాన్ని ప్రతి ఎన్నికల్లో వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగాంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేలా తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలలో రంగోలి పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్ అవగాహన కల్పించారు. రంగోలిలో గెలుపొందిన వారికి త్వరలోనే బహుమతులను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలదేవి మాట్లాడుతూ మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు వచ్చిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం జనవరిలోనే నమోదు ఉంటుందన్నారు. గత సంవత్సరం ఎన్నికల సంవత్సరం కావడంతో నాలుగు సార్లు నమోదుకు అవకాశమిచ్చారన్నారు. కొత్త నమోదుకు ఫాం6, తొలగింపుకు ఫాం7, మార్పులు చేర్పులకు ఫాం8 ద్వారా చేసుకోవచ్చన్నారు. ఈ విషయాన్ని ఇతరులకు కూడా విద్యార్థులు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్, వైస్ ప్రిన్సిపల్ కీర్తి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 17న రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హోటల్‌లో జరిగే రెండవ ఏఎన్ఎంల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ కోరారు. మహాసభలకు సంబంధించి వాల్ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ వారి జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్‌లైన్ పనులు చేయాల్సి వస్తుందన్నారు. ఈ పాటికే చాలామంది రిటైర్మెంట్ అయ్యారని, మరి కొంతమంది విరమణకు దగ్గరలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రథమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి పోరాటాల రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చిన జిల్లా వైద్యాధికారి సీతారాం నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దివాకర్, 2వ ఏఎన్ఎం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, జాయింట్ సెక్రటరీలు భూదేవి, వసంత, లక్ష్మీ మీర, గీత, యశోద పాల్గొన్నారు.



ఉత్తమ ప్రతిభ కనబర్చిన గిరిజన విద్యార్థులు



నవతెలంగాణ-నిర్మల్

ఈనెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు 3రోజుల పాటు ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ క్రీడా ప్రాంగణంలో జరిగిన ఐదవ గిరిజన రాష్ట్ర స్థాయి పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన గిరిజన ఆశ్రమ పాఠశాలల బాలికలు పలు క్రీడా విభాగాల్లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబర్చినట్టు జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జె.అంబాజీ శుక్రవారం తెలిపారు. క్యారామ్ బోర్డు, చేస్, ఖోఖో, పోటీల్లో మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. అండర్-14 బాలికల కబడ్డీ, అండర్-17 వాలీబాల్, అండర్-14 ఆర్చరీ పోటీలలో రెండో స్థానంలో, లాంగ్ జంప్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి ఉత్తమ ప్రదర్శన కనబర్చినట్టు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులను ఏసీఎంఓ శివాజీ, క్రీడా అధికారి భుక్య రమేష్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనుష, రాంజీ, ఉపాధ్యాయులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-సారంగాపూర్

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, సీసీఐ మార్కెట్ అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలోనే అమ్మాలన్నారు. 8 నుంచి 10 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్ రూ.7,521 మద్దతు ధర పొందాలని సూచించారు. అనంతరం రైతు వేదిక భవనంలో కళ్యాణలక్ష్మీ షాదిముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అలాగే కౌట్ల(బి) గ్రామం నుంచి అడెల్లి తండాకు రూ.2 కోట్ల 40 లక్షల నిధులతో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ అబ్దుల్ హది, తహశీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, బీజేపీ మండల అధ్యక్షులు కరిపే విలాస్, సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్‌గౌడ్, రాంశంకర్‌రెడ్డి, గంగారెడ్డి, శ్రావణ్, చెన్న రాజేశ్వర్, సాహెబ్‌రావు, సామల వీరయ్య, రాంరెడ్డి, భూమారెడ్డి, తిరుమలచారి, మహేష్‌రెడ్డి, పాల్గొన్నారు.

గిరిజన క్రీడోత్సవాల్లో మెరిసిన జిల్లా విద్యార్థులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉట్నూరులో ఈనెల 5 నుండి 7 వరకు జరిగిన రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోఉత్సవాల్లో ఉట్నూర్-2 జోన్-4 ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా క్రీడాకారులు మెరిశారు. జిల్లా గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి వివరాలు వెల్లడిస్తూ అథ్లెటిక్స్‌లో 12బంగారు, 10 వెండి, 5 కాంస్య పతకాలతో బాలికల ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారని తెలిపారు. ఖోఖో అండర్ 14, 17 బాలికల విభాగంలో విజేతగా నిలవడంతో పాటు బాలుర విభాగంలో మూడో స్థానంలో నిలిచారని తెలిపారు. వాలీబాల్ అండర్ 17లో విజేతగా నిలిచారని, టెన్నికాయిట్‌లో బాలురు మొదటి స్థానం సంపాదించగా, బాలికలు ద్వితీయ స్థానం పొందారన్నారు. క్యారమ్స్‌లో, చెస్‌లో రన్నర్‌లుగా నిలిచారని తెలిపారు. గెలిచిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన శిక్షకులను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి అభినందించారు.

ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం జయంతి

నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

స్వాతంత్ర్య సమరయోధులు దేశ తొలి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి ఉత్సవాలను శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని శేఖ్ సహాబ్ పేటలో కలాం గుణం ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు నివాళు లర్పించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో పోషించిన కీలక భూమికను వివరించారు. ఈనెల 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చౌరస్తాలో స్మారక క్లాక్ టవర్ వద్ద నిర్వహించే జిల్లాస్థాయి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ అబ్రరుల్ హసన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ఫ్లెక్సీల కొట్లాట



నవతెలంగాణ-బోథ్

బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య ఫ్లెక్సీల కొట్లాటకు దారితీసింది. మండలంలోని పొచ్చర క్రాస్ రోడ్డు వద్ద గతంలో మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు ఫ్లెక్సీ కోసం బోర్డును ఏర్పాటు చేశారు. వాటిపై బీఆర్ఎస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యేకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి జన్మదిన శుభాకాంక్షలు ఫ్లెక్సీని బీఆర్ఎస్ ఫ్లెక్సీ పక్కనే ఏర్పాటు చేశారు. పొచ్చర సాయి ఫంక్షన్ హాల్ పెండ్లి శుభ కార్యాలకు హాజరైన తిరిగి వస్తుండగా మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నాయకులు చూసి ఆ ఫ్లెక్సీని పక్కన పెట్టారు.తమ ఫ్లెక్సీని తొలగించారని కాంగ్రెస్ బోథ్ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఫ్లెక్సీని చించి వేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు.

ఎంఈఓకు ట్రస్మా సన్మానం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతనంగా మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాథోడ్ సుభాష్‌ను ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు దేవ భూషణం, నాయకులు నరేందర్, కోటేశ్వర్‌రావు, కిరణ్, చారి పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



నవతెలంగాణ-జైపూర్

గంగిపల్లిలో శుక్రవారం తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ప్రకటించిన ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.2,320, బీ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాల్‌కు రూ.2,300 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం రాజకుమార్, మహిళా సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

నేడు యధావిధిగా పత్తి కొనుగోళ్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రెండవ శనివారం ఈ నెల 9న కూడా యధావిధిగా పత్తి కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పత్తి కొనుగోలు సీసీఐ, ప్రైవేట్ ద్వారా యధావిధిగా కొనసాగుతుందన్నారు. రైతులు శనివారం కూడా తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరించిన ఆర్‌సీఓకు సన్మానం



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా రీజనల్ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన అగస్టీన్‌ను బీఆర్ఎస్‌వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సేవలు అందించేందుకు వచ్చిన అగస్టీన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు, విద్యార్థులకు గురుకుల విద్యాలయాలకు సంబంధించి సమస్యలు తలెత్తకుండా చూడాలని కోరారు. అగస్టీన్ సానుకూలంగా స్పందిస్తూ ఏజెన్సీ ప్రాంతంలో నిరంతరం సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ఇన్‌చార్జి బాబా శ్యామ్ టైగర్, దినేష్, క్రాంతి పవర్, కృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

నవతెలంగాణ-హాజీపూర్

తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీఓ గూడూరు శ్రీనివాసరావు సందర్శించారు. ఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తహసీల్దార్ కార్యాలయానికి మొదటిసారిగా వచ్చినందుకు తహశీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండే, డీటీ హరిత, ఆర్ఐ ప్రభు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయాన్ని పర్యవేక్షించి పలు రికార్డులను, ధరణి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఆరా తీశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని భుక్తాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో లైన్‌ల మరమ్మతుల కొరకు శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనివల్ల విద్యానగర్, భుక్తాపూర్, ద్వారకానగర్, సినిమారోడ్, మోచిగల్లి, రాణిసతిజి కాలనీల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అంతరాయానికి విద్యుత్ వినియోగదారులందరు సహకరించాలని కోరారు.

నిర్మల్‌టౌన్ : విశ్వనాథ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ రవి ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రికల్చర్ మార్కెట్ ఏరియా, మోచిగల్లీ, బుధవార్‌పేట్, గాంధీచౌక్, కబూతర్ కమాన్, బంగల్‌పేట్, బోయవాడ, రామ్‌రావు భాగ్, సాయిబాబా ఆలయం, విశ్వనాథ్‌పేట్, వైయస్సార్ కాలనీ, గాజులపేట్ డాక్టర్స్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE AT: ADILABAD
I.A.No. 279/2024
in
A.S.No. 17/2023

Between:-
Boggula Tulasamma (Died) & 3 Others
...Petitioners/Appellants
AND
Mohd. Shafi & 5 others
...Respondents/Defendants

To
Mohd. Khaleel S/o. Ismail, Age: 36 years, Occ: Business R/o. Ice Factory at Ankoli Village Road, Kachikant Road, Adilabad.
...Respondent/Defendant No.2

Take notice that the above named petitioners filed a petition vide I.A.No. 279/2024 in above case to condone a delay of (7) days in resubmitting appeal suit.

You are hereby required to appear in this Court in person or by Advocate duly instructed on **10-12-2024 at 10:30 AM** to show cause and file counter, failing which the said application will be heard and determined ex-parte.

// BY ORDER OF THE COURT //
Sd/-
Jadhav Sangeetha
Advocate, Adilabad
Cell: 9391683424.